# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల

## కుమ్రం భీం ఆసిఫాబాద్

శుక్రవారం 20 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 20, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 12
PAGES





ఆసిఫాబాద్ : మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్‌సహదేవరావు

- పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- సమస్యలుంటే దృష్టికి తీసుకురావాలి
- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

.. మధ్యపేజీలో

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### మళ్లా అధికారంలోకి వచ్చేది కేసీఆర్ సర్కారే

*పెంచికల్ పేట్, అక్టోబర్ 19 : ఇదివరకున్న సర్కారోళ్లు ముసలోళ్లకు రూ.200 పింఛనే ఇచ్చేటోళ్లు. గా డబ్బులు కూడా టైమ్‌కు రాకపోతుండే. ఆఫీసుల చుట్టూ తిరిగే తిరిగి యాష్టకొచ్చేది. మస్తు తిప్పల పెట్టేటోళ్లు. తెలంగాణ వచ్చినంక మాకు ఢోకా లేకుంటైంది. సీఎం కేసీఆర్ మా పింఛన్లను రూ.2016 చేసిండు. ఎవ్వరినీ అడుగుడు అవసరమే లేదు. ఎవ్వరికీ రూపాయి ఇచ్చేది లేదు. డైరెక్ట్ నా ఖాతాల్నే డబ్బులు పడేటట్లు చేసిన్రు. ఇగ వచ్చే ఎన్నికల్లో మళ్లా గెలిస్తే పింఛన్‌ను రూ.5016కు పెంచుతమని సీఎం కేసీఆర్ చెప్పిన్రు. మస్తు సంబురమైతంది. ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే మాకు మస్తు నమ్మకం. గౌరవం కూడా.. గందుకే మేమంతా కలిసి గాయననే మళ్లా గెలిపించుకుంటం.*

**- పోర్తేట్టి పోనాజి రావు, పెంచికల్ పేట్**



# పింఛన్.. పెంచెన్!

- వృద్ధులు, కార్మికులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల హర్షాతిరేకాలు






## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో 'ఆసరా' పెంపుపై ఆనందం

**ఆసరా పింఛన్లు** అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. వృద్ధాప్యంతోపాటు ఇతర కారణాలతో బాధపడుతున్న అభాగ్యులకు ప్రభుత్వం చేయూత అందిస్తున్నది. ఇప్పటికే వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడీ, కల్లుగీత వంటి కార్మికులకు నెలకు రూ.2,016 ఇస్తుండగా.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంవత్సరం రూ.3,016 ఇచ్చి, రానున్న ఐదేళ్లలో యేడాదికి రూ.500 పెంచుకుంటూ రూ.5,016 చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అదేవిధంగా దివ్యాంగులకు కూడా రూ.4,016 పింఛన్ ఇస్తుండగా.. రానున్న ఐదేండ్లలో రూ.6 వేలు చేస్తామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. దీంతో మాపై మరోసారి కేసీఆర్ ప్రేమను చాటారని, వారు తీసుకున్న నిర్ణయం మా జీవితాల్లో భరోసా నింపిందని వృద్ధులు, దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇవ్వని వారు తెలంగాణలో ఎలా ఇస్తారని, వారిని నమ్మమని పేర్కొంటున్నారు.

**- మంచిర్యాల, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

..మధ్యపేజీలో



పార్టీలో చేరిన గంగాపూర్, దిగిడ గ్రామాల యువకులతో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



గిరిజన మహిళను ఆప్యాయంగా పలకరిస్తున్న ఆసిఫాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి

# పర్యటిస్తూ.. పలకరిస్తూ..

8లో..

## పల్లెల్లో బీఆర్ఎస్ ప్రచారజోరు

- విస్తృతంగా పర్యటిస్తున్న అభ్యర్థులు కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప, దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య
- పలు పార్టీల నుంచి భారీగా చేరికలు

***బీఆర్ఎస్ అభ్యర్థులు*** అలుపెరుగకుండా ప్రచార జోరు కొనసాగిస్తున్నారు. పల్లెల్లో పర్యటిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఈ పదేళ్లలో కేసీఆర్ సర్కారు చేపట్టిన ప్రగతిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. గురువారం ఆసిఫాబాద్ నియోజకవర్గంలో జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మంచిర్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే దివాకర్‌రావు, బెల్లంపల్లి నియోజకవర్గంలో దుర్గం చిన్నయ్య, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని విస్తృతంగా ప్రచారం చేయగా, ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఆప్యాయంగా పలకరిస్తూ.. మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ ముందుకుసాగారు. ఆయా చోట్ల పలు పార్టీల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**- కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)**



మంచిర్యాల టౌన్ : పద్మశాలి కాలనీలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు



బెల్లంపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

- ఓటమి భయంతో పోటీకి భయపడుతున్న ప్రతిపక్షాలు
- బీజేపీ నుంచి పోటీకి గడ్డం వివేక్ నిరాసక్తత
- కారు జోరుకు ఢీలా పడుతున్న కాంగ్రెస్, బీజేపీ



.. మధ్యపేజీలో

# చేజారినట్లేనా?

## పొత్తులో భాగంగా సీపీఐకి చెన్నూర్ సీటు కేటాయించనున్న కాంగ్రెస్

**కారు జోరుకు** ప్రతిపక్షాలు ఢీలా పడుతున్నాయి. హస్తం అస్తవ్యస్తంగా మారగా.. కమలం వాడిపోతోంది. చెన్నూర్ నియోజకవర్గంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ప్రచారంలో దూసుకుపోతుంటే.. ప్రతిపక్షాలు అభ్యర్థులను కూడా ప్రకటించలేదు. బీఆర్ఎస్ దూకుడు, సుమన్ గెలుపు ఖాయమనే భయంలో కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ టికెట్‌ను సీపీఐకి కేటాయించాలని చూస్తోంది. ఇక్కడ సీపీఐకి అసలు అభ్యర్థే లేడు. అరువుకు తెచ్చుకోవాల్సిందే. దాదాపు 13 మంది కాంగ్రెస్ టికెట్ వస్తోందని ఆశించినా వారి ఆశలు అడియాశలు అయ్యే పరిస్థితి ఉంది. ఇక, బీజేపీ నుంచి గడ్డం వివేక్ పోటీ చేస్తారని భావించినా.. ఆయన కూడా నిరాసక్తత చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వివేక్ నియోజకవర్గంలో పర్యటించినపుడు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో చెన్నూర్‌లో చేయి జారినట్టేనని ప్రజలు భావిస్తున్నారు.

**- మంచిర్యాల, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**